www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 5 నవంబర్ 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఎస్.యానాం-ఎర్ర వంతెన రోడ్డు నిర్మించాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్.యానా-ఎర్రవంతెన ప్రధాన రహదారిని పూర్తి స్థాయిలో నిర్మించాలని కలెక్టర్ మహేష్ కుమార్‌కు సోమవారం ఉప్పలగుప్తంకు చెందిన ప్రజలు వినతిపత్రం అందించారు. 25 ఏళ్లుగా ఒఎన్‌జిసి, వేదాంత, ఆయిల్ కంపెనీలు తమ కార్యకలాపాలను ఈ రోడ్డు మీదుగానే సాగిస్తున్నాయని తెలిపారు. రూ.కోట్ల ఆదాయం పొందుతున్న చమురు సంస్థలు ఈ గ్రామాల ప్రజలకు మాత్రం పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం నిర్మించడంలో అలసత్వం వహిస్తున్నాయని గ్రామస్తులు వాపోయారు. ఈ కార్యక్రమంలో పొలమూరి మోహన్ బాబు, కుంచే బాబులు, పెట్టా అప్పారావు, దేవరపల్లి నాని, జంగా ప్రసాద్, వస్కా మల్లేశ్వరరావు, పండు అంబేద్కర్, బూసి వెంకటేశ్వరావు, కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

నేను హోం మంత్రి అయితే...

పరిస్థితి ఇలా ఉండదు...
పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి
డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, పిఠాపురం, గొల్లప్రోలు

'క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని, తప్పు చేసిన వారిని శిక్షించాల్సిందే, నేను హోం మంత్రిని అయితే పరిస్థితి ఇలా ఉండదు' డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పోలీసులను ఉద్దేశించి అన్నారు. సోమవారం ఆయన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేసి చంపేస్తే కులాన్ని వెనకేసుకొస్తారా అని పోలీసులను నిలదీశారు. గత ప్రభుత్వ మాదిరిగా పాత పద్ధతులనే వ్యవహరిస్తామంటే కుదరదని, డిజిపి బాధ్యత తీసుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇళ్లలోకి వెళ్లి మహిళపై అత్యాచారం చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణ అనే అలవాటు అధికారులకు తప్పిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. హోం మంత్రిగా బాధ్యతలను తీసుకోవాలని అనితను ఉద్దేశించి అన్నారు. ఆడబిడ్డల మానప్రాణాల రక్షణకు పోలీసులతే బాధ్యత అన్నారు. తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిని అని హోం మంత్రిని అయితే పరిస్థితి ఇలా ఉండదన్నారు. తాను హోం శాఖను తీసుకుంటే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహాలో వ్యవహరిస్తానన్నారు. బయటకు వస్తే ప్రజలు తిడుతున్నారని ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని డిజిపిని కోరారు.

మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాని పవన్‌కళ్యాణ్ అన్నారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామన్నారు. త్వరలోనే పిఠాపురం నియోజకవర్గ ప్రాంత అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఇసుకను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. చేబ్రోలు పట్టు రైతుల సమస్యపై ఆంధ్రప్రదేశ్ సెరికల్చర్ స్టేట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బృందం అధ్యయనం చేస్తుందన్నారు. పంట నష్టపోయిన రైతులకి తక్షణ సాయంగా రూ.11లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ చొరవ తీసుకొని ఫార్మా కంపెనీల ప్రతినిధులు, మత్స్యకార నాయకులు, మత్స్యకారులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే టెక్నికల్ సమస్యలు పరిష్కరించి సెజ్ రైతులకు భూములను అప్పగించాలని అధికారులను ఆదేశించారు. కూటమి ఎంఎల్‌ఎలు సాంఘిక సంక్షేమ హాస్టళ్లను పరిశీలించాలని, అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవాలని కోరారు. గొల్లప్రోలులోని బాలుర జడ్‌పి ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. స్కూల్లో సైన్స్ ల్యాబ్‌ని ప్రారంభించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఎంత బాగా చదువుకుంటే దేశం అంత అభివృద్ధి చెందుతుందన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

గొల్లప్రోలు సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

రూ.5.52 కోట్ల పనులకు శ్రీకారం

నియోజకవర్గంలో రూ.5.52 కోట్ల పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. రూ.28.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న గొల్లప్రోలు తహశీల్దార్ భవన నిర్మాణం పనులు ప్రారంభించారు. రూ.16 లక్షలతో యుపిహెచ్‌సి. ప్రహరీ, ఎలక్ట్రికల్, పారిశుధ్య పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో సుద్దగడ్డ డ్రెయిన్‌పై 9.2 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించారు. సిఎస్‌ఆర్ నిధులు రూ.3.2 లక్షలతో మొగలి సూరీడు చెరువు సుందరీకరణ, రూ. 24 లక్షలతో సూరంపేట ఉత్తర, దక్షిణం వైపు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, రూ.19 లక్షలతో గొల్లప్రోలు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల ఆధునికీకరణ, రూ. 62 లక్షలతో మండల ప్రజాపరిషత్ పాఠశాల నంబర్ 2 గొల్లప్రోలు తరగతి గదుల నిర్మాణం, కాంపోనెంట్స్, అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కృత్రిమ అవయవాలు, మూడు చక్రాల సైకిల్స్ తో పాటు వికలాంగులకు అవసరమైన పరికరాలు పంపిణీ చేశారు. మొత్తం 143 మంది వికలాంగులకు వినికిడి సామాగ్రి, ట్రై సైకిల్స్ తదితర 240 ఉపకరణాలు అందజేశారు. పవన్ కళ్యాణ్ వెంట కాకినాడ జిల్లా కలెక్టర్ షన్ మోహన్ సగిలి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, స్థానిక జనసేన, టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి

ఉప ఎన్నిక షురూ

గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికకు షెడ్యూల్ విడుదల
షేక్ సాబ్జీ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నిక
11న నోటిఫికేషన్, డిసెంబర్ 5న పోలింగ్, 9న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల నగారా మోగింది. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 18 వరకూ నామినేషన్ల ప్రక్రియ సాగనుంది. 19న పరిశీలన, 21 వరకూ నామినేషన్ల ఉపసంహరణ కొనసాగనుంది. డిసెంబర్ 5న పోలింగ్, డిసెంబర్ 9న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నిక 2021 మార్చిలో జరిగింది. ఆ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన షేక్ సాబ్జీ అఖండ విజయం సాధించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపులోనే విజయకేతనం ఎగురవేశారు. 2023 డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో సాబ్జీ మృతి చెందారు. ఎంఎల్‌సి పదవీకాలం ఆరేళ్లు ఉండగా సాబ్జీ దాదాపు రెండున్నరేళ్లు మాత్రమే పదవిలో ఉన్నారు. ఇంకా దాదాపు మూడున్నరేళ్లు పదవీకాలం ఉండటంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికకు సంబంధించి ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితా వంటివి పూర్తి చేసి ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది.

దాదాపు 16 వేల మంది ఉపాధ్యాయ ఓటర్లు

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉండటంతో జులై 29 నుంచి ఓటుహక్కు నమోదు ప్రారంభించారు. సెప్టెంబర్ మూడో తేదీ వరకూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో ఓట్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 14,191 మంది దరఖాస్తు చేసుకోగా, పరిశీలన అనంతరం 13,677 మందికి ఓటుహక్కు కల్పించారు. అక్టోబర్ 24న ముసాయిదా జాబితాను ప్రకటించారు. తర్వాత 2,771 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. తుది ఓటర్ల జాబితాను ఈ నెల 6న ప్రకటించనున్నారు. దాదాపు 16 వేల మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండనున్నట్లు తెలిసింది. 2021లో జరిగిన ఎన్నికల్లో 17 వేల మందికిపైగా ఓటర్లు ఉండగా, ఈసారి ఓటర్ల సంఖ్య తగ్గింది

ఎన్నికల కోడ్ అమల్లోకి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమ ల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఎన్నిక పూర్తయ్యే వరకూ కొత్త పనులకు శంకుస్థాపన చేయడం, ప్రారంభోత్సవాలు చేయకూడదు.

పిడిఎఫ్ అభ్యర్థిగా గోపీమూర్తి

2021లో జరిగిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్య ర్థిగా షేక్ సాబ్జీ గెలుపొందారు. అంతకుముందు రాము సూర్యారావు పిడిఎఫ్ నుంచి గెలుపొందారు. ఈసారి జరగనున్న ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఆయన రెండు జిల్లాల్లో ఉపాధ్యాయులను, సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరుతూ ముందుకు సాగుతున్నారు. అధికారపక్షం కూటమి నుంచిగాని, ప్రతిపక్ష వైసిపి నుంచిగాని అభ్యర్థులను బరిలోకి దింపే అవకాశం ఉండదని తెలుస్తోంది. గెలిచిన అభ్యర్థి పదవీ కాలం 2027 మార్చి వరకూ మాత్రమే ఉండనుంది. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు వెనుకంజ వేస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రతిసారీ పిడిఎఫ్ బలం గా పోటీ ఇవ్వడమే కాకుండా విజయకేతనం ఎగురవేస్తోంది. ఒకవేళ పోటీ చేసి నా గెలిచే అవకాశాలు ఉండవనే అభిప్రాయం అధికార, ప్రతిపక్ష నాయకుల్లో వ్యక్తమవుతోంది.

సిహెచ్‌సి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అభివృద్ధి చేయడానికి కషి చేస్తానని, ఆసుపత్రి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, ఎంఎల్‌ఎ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మట్టపర్తి లక్ష్మి, ఉలిశెట్టి అన్నపూర్ణ, పితాని శ్రీనివాస్‌ను సన్మానించారు. జి.పెదకాపు, స్థానిక సర్పంచ్ రేవయ జ్యోతి, గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, పినిశెట్టి బుజ్జి, సూరిశెట్టి శ్రీనువాస్, మోకా పార్వతి, జొన్నలగడ్డ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా రాజు

ప్రజాశక్తి - ఆలమూరు

ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న ఎ.రాజు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తి బాధ్యతతో పనిచేస్తానని, ప్రజాప్రతినిధులను, సిబ్బందిని కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

సోమేశ్వరాలయంలో మంత్రి సుభాష్ పూజలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రం కోటిపల్లి శ్రీఛాయాసోమేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అర్చకులు మంత్రికి స్వాగతం పలికారు. ఆలయ ఇఒ జొన్నాడ భీమశంకరం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పండు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- అల్లవరం

గుబ్బలవారి పాలెంలో గుబ్బల పండు సతీమణి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఆయన వెంట కట్ట నానాజీ, కట్ట బ్రహ్మాజీ, పాటి శ్రీరామ్, రేవు శ్రీను ఉన్నారు.

కార్టూ'నిజం'



అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-సఖినేటిపల్లి

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర గ్రామంలోని ముడకల మేరీ కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. రాజోలు, గన్నవరం నియోజకవర్గాల రెడ్ క్రాస్ సమన్వయకర్త జంపన బుజ్జి రాజు ద్వారా టార్పాలిన్, హైజీనిక్ కిట్, వంట సామగ్రి, జంపన బుజ్జిరాజు ఆర్థిక సాయంతో బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సహాయ కార్యదర్శి బోనం రాజు, అల్లూరి మధు, రవిరామరాజు, ఆటారం మాస్టారు, బాబ్జీ మాష్టారు, బోనం విజయ సారథి, కొల్లు అప్పారావు, మిథున్, కొల్లాబత్తుల సామ్యూల్ రాజు, దొండపాటి రమేష్, రెడ్ క్రాస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు లక్ష్మిప్రియ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రస్థాయి హైజంప్, లాంగ్ జంప్ పోటీలకు కుందూరు విద్యార్థిని గుబ్బల కుందన లక్ష్మీప్రియ ఎంపికైందని పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కుందన లక్ష్మి ప్రియ ప్రథమ స్థాయిలో నిలవడంతో ఈ నెల ఐదు, ఆరు, ఏడు తేదీల్లో ఏలూరు జిల్లా ఉంగుటూరులో జరిగే అండర్ 14 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని వారు వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కుందన ప్రియను కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పంపన సత్యానందం, హెచ్‌ఎం చింతలపూడి ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు అయినపర్తి సత్యనారాయణ అభినందించారు.

ఏడిద బాధితులకు జెవివి నేతల పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

ఇటీవల ఏడిద ఘటనలో బాధితులైన పాలపర్తి చంద్రశేఖర్, కొల్లి చంటిని జెవివి రాష్ట్ర నాయకులు చల్లా రవికుమార్, జిల్లా కార్యదర్శి గండి స్వామిప్రసాద్ సోమవారం పరామర్శించారు. ఇది చాలా హేయమైన చర్య అన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వ పరంగా అందించాలని కోరారు. సిఐటియు నాయకులు కోమారపు నరేంద్రకుమార్, బంగారు కొండ, పిట్ట శీను, బొత్స హరికృష్ణ, రాజేంద్రప్రసాద్, అశోక్, బొత్స సత్యనారాయణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

వివిధ సమస్యలపై 9 దరఖాస్తులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటిలో 3 రీసర్వేపై ఫిర్యాదులు, 2 మద్యం దుకాణాలపై ఫిర్యాదులు, 2 ఆక్రమణలు తొలగించాల్సిందిగా 1, దారి మార్గం కల్పించాల్సిందిగా 1, పంచాయితీలో పరి శుభ్రత గురించి మొత్తం తొమ్మిది దరఖాస్తులు అందాయని ఆర్‌డిఒ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సబ్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రశాంతి వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలోని వాకతిప్ప పిహెచ్‌సిని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి విభాగాలైన ఫార్మసీ, లేబరేటరీ, అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ విభాగం, లేబర్ రూమ్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, తదితర అంశాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, రికార్డులు, తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పి.చంద్రమౌళి, డాక్టర్ సిహెచ్.రాకేష్ కృష్ణ చౌదరి, కమల్ శేషు, బిషప్, సూపర్వైజర్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

6తో పట్టభద్రుల ఓట్ల నమోదు ముగింపు

- నవంబర్ 6 వరకు పొడిగించే అవకాశం
- గడువు పెంచాలని కోరుతున్న పట్టభద్రులు

ప్రజాశక్తి-అమలాపురం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నిక ఓటు నమోదుకు అర్హులైన పట్టభద్రులు నవంబరు 6 వరకూ ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ నియోజకవర్గం పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో అర్హుల నుంచి ఫారం-18 ద్వారా ఓటుకు దరఖాస్తులు అధికారులు స్వీకరిస్తున్నారు. నవంబరు 23న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. అదే రోజు నుంచి డిసెంబరు 9 వరకు మళ్లీ అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. వీటిపై డిసెంబరు 25 నాటికి స్క్రూటినీ పూర్తి చేసి, ఆ నెల 30న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారు. దీని ఆధారంగా ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. 2019 ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 2,93,794 కాగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఓటర్ల సంఖ్య 1,72,415. మొత్తం పోలింగ్ కేంద్రాలు 293 కాగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాలు కార్యాలయాల్లో ఫారం-18 దరఖాస్తు పొందాలి. గెజిటెడ్ అధికారితో ధ్రువీకరణ చేసిన డిగ్రీ ధ్రువపత్రం నకలు జత చేయాలి. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు అతికించాలి. ఆధార్ కార్డు నకలు, చిరునామా ధ్రువీకరణ పత్రం జత చేయాలి. అన్ని కలెక్టరేట్‌లలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కార్యాలయంతో పాటు సబ్ కలెక్టర్, ఆర్‌డిఒ, తహశీల్దారు, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్, ఎంఇఒ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ceoandhra.nic.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేయవచ్చు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో నివాసిగా ఉండి ఈ ఏడాది నవంబరు 1 నాటికి మూడేళ్ల ముందు డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ ఓటు నమోదుకు అర్హులు.

మార్చి 29 వరకూ ఎంఎల్‌సి ఐవి పదవీ కాలం

ప్రస్తుత ఉభయగో దావరి జిల్లాల పట్ట భద్రుల ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర రావు(ఐ) పదవీ కాలం 2025, మార్చి 29తో ముగియనుంది. 2019, మార్చి 22న జరిగిన ఎన్నికల్లో ఆయన నల్లమిల్లి శేషారెడ్డిపై మొదటి ప్రాధాన్యతా ఓటుతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో 46 మంది పోటీ చేశారు.

అర్హులంతా నమోదు చేసుకోవాలి

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి. గత ఎన్నికల్లో ఉన్న ఓటర్ల జాబితా ఇప్పుడు పని చేయదు. మీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే గుర్తింపు పొందిన కార్యాలయాలకు వెళ్ళి ఫారం- 18 దరఖాస్తులో మీ వివరాలు నమోదు చేసి ఆయా కార్యాలయాల్లో అక్కడే అందజేయాలి. ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేయవచ్చు. ఏదైనా కార్యాలయంలో పని చేసే అర్హులైన ఓటర్లు అక్కడి అధికారి ధ్రువీకరణతో ఏక మొత్తంలో దరఖాస్తులు స్వీకరిస్తారు.

- డి.అశోక్, డిటి, అమలాపురం.

అమలాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

అల్మికో సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

వికలాంగులకు అల్మికో సంస్థ అందజేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిపి అంబటి భవాని అన్నారు. సోమవారం పట్టణంలో ఉచిత ఉపకారణాల ఎంపిక కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ వికలాంగులు, వయోవృద్ధులకు సేవ చేసేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ అలుపెరగని కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అల్మికో సంస్థ సౌజన్యంతో ఉపకరణాలు ఉచితంగా అందజేస్తామన్నారు. మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళిక కలిగి ఉన్నారని, అవసరమైన, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం చేసేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాలనే మనసు కలిగి ఉండటమే గొప్ప విషయమని, వికలాంగులు, వృద్ధులకు సేవ చేసే అవకాశం రావడం అదష్టంగా మంత్రి భావిస్తున్నరని తెలిపారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గుర్తింపు శిబిరానికి సుమారు 400 మంది హాజరు కాగా 350 మంది వరకు అర్హులుగా గుర్తించామన్నారు.

ఎంఎల్‌సి ఓటు నమోదుపై ప్రచారం

ముమ్మిడివరం : ఎంఎల్‌సి ఎన్నికకు అత్యధిక మంది గ్రాడ్యుయేట్లను ఓటరుగా నమోదు చేర్పించడమే లక్ష్యంగా టిడిపి శ్రేణులు కృషి చేయాలని పార్టీ ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఏడు సచివాలయాల పరిధిలో ఓటు నమోదు ప్రక్రియను సోమవారం అశోక్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు నియోజక వర్గ పరిధిలో సుమారు 15 వేల మంది గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని ఎంఎల్‌ఎ సుబ్బరాజు సూచన మేరకు, శ్రేణులతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.

గ్రామ సభలతో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం, ఆలమూరు

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తోందని కపిలేశ్వరపురం తహశీల్దారు పి.చిన్నారావు అన్నారు. మండలంలోని తాతపూడి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గూటం శ్రావణి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. భూ సర్వేలో లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూటం శ్రావణి, ఎంపిటిసి జిత్తుక వెంకటలక్ష్మి, ఆర్‌ఐ అజ్జమ్మ, విఆర్‌ఒలు వెన్నేటి రామకృష్ణ పాల్గొన్నారు.

భూ సమస్యలపై రైతులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆలమూరు తహశీల్దారు కెజె.ప్రకాష్ బాబు అన్నారు. మండలంలోని నర్సిపూడి పంచాయతీ వద్ద సర్పంచ్ కండిబొట్ల శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ మాజీ అధ్యక్షుడు రాయుడు బాబ్జి, ఎంపిటిసి మేడిశెట్టి సుబ్బారావు, కూటమి నాయకులు ఉండమట్ల బాలాజీ, ఆర్‌ఐ రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి కె.కృష్ణ, విఆర్‌ఒ ఏసు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-అమలాపురం

మండపేటలోని ఏడిదలో దళిత యువకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గోడిలంక అంబేద్కర్ నగర్‌లో సోమవారం జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.రామకృష్ణ, కిషోర్, కె.శ్రీను, బి.సత్యనారాయణ, పి.తులసీరావు, బి.సుబ్బారావు, తారక రామారావు, కార్తీక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు దళిత సంఘాల నాయకులు జిత్తుక సత్యనారాయణ, అమలాదాసు బాబురావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు. బిఎస్‌పి నాయకులు పొలమూరి మోహన్, కెవిపిఎస్ నాయకులు గెడ్డం విజయ్, గిడ్ల శ్యామ్, గెల్లా రాజేంద్ర వినతిపత్రం అందించారు.

పూజారిపాలెంను పంచాయతీ చేయాలి

ప్రజాశక్తి-కొత్తపేట

పలివెల శివారు పూజారిపాలెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్, ఆర్‌డిఒలకు గ్రామ ప్రజలు సోమవారం వినతి పత్రం అందజేశారు. దీనిలో భాగంగా బిఎస్‌పి నియోజకవర్గ సెక్రటరీ కుసుమ సురేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పైబడినా ఇప్పటికీ పూజారిపాలెం గ్రామాభివద్ధికి నోచుకోలేదన్నారు. గ్రామంలో ఇప్పటికీ సరైన రోడ్లు, సరైన డ్రైనేజీ, సరైన విద్యుత్ దీపాలు, మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రేగుల గంగరాజు, టి.సందీప్, వి.రమేష్, పి.వెంకటేష్ నెల్లి మహేష్ పాల్గొన్నారు.

నైపుణ్య గణనతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నైపుణ్య గణనతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ట్రైనర్స్ దుర్గా ప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్లో ఎంపిడిఒ వెంకటాచార్య అధ్యక్షతన నైపుణ్య గణనపై ఎన్యూమరేటర్లకు సోమవారం శిక్షణ నిర్వహించారు. ఎన్యుమరేటర్లు సర్వేలో 15 నుండి 59 ఏళ్ల మధ్య గల వారిని గుర్తించి వారి డేటాను యాప్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా వారికి అవసరమైన శిక్షణ నిచ్చి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చేందుకు దోహదం చేస్తుందన్నారు. ఎఒ ఎవిఎన్.శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలో సోమవారం వేర్వేరు చోట్ల ముగ్గురు మృతి చెందారు. జగ్గంపేట పోలవరం కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందగా, మరొక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. మండలంలోని నరేంద్రపట్నంలో విద్యుత్ తీగలు తగిలి ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట నుంచి గుర్రంపాలెం వెళ్ళే రోడ్డులో ఉన్న పోలవరం కాలువలో పడి స్థానిక పద్మనాభనగర్‌కు చెందిన చిక్కాల చక్రధర్ (27) మృతి చెందాడు. శ్రీరామ్ నగర్‌లో ఒక గుర్తు తెలియని యాచకుడు మృతి చెందాడు. అలాగే మండలంలోని నరేంద్రపట్నంలో అడవి పందుల కోసం గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి గ్రామానికి చెందిన పోతురాజు తలుపులియ్య (37) మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

ఆస్తి కోసం తండ్రిని చంపిన తనయుడు

ప్రజాశక్తి - అన్నవరం

ఆస్తి కోసం కన్న తండ్రినే కడతేర్చాడు కొడుకు. ఈ సంఘటన తొండంగి మండలం గొల్ల ముసలయ్యపేట గ్రామంలో సంచలనం సృష్టించింది. తొండంగి ఎస్ఐ జగన్ తెలిపిన వివరాల ప్రకారం.. తొండంగి మండలం గొల్ల ముసలయ్య పేట గ్రామానికి చెందిన మృతుడు తాతారావు (60)కి ముగ్గురు కుమారులు ఉన్నారు. తనకున్న 9 ఎకరాల భూమిని ముగ్గురు కుమారులకు మూడు ఎకరాల చొప్పున పంచి ఇచ్చేశాడు. అయితే తన చిన్న కుమారుడు యాదాల గోవింద్‌కు ఇచ్చిన మూడెకరాలలో ఒక ఎకరం చేపల చెరువు ఉంది. అధిక ఆదాయం వచ్చే చేపల చెరువు తనకి ఇవ్వకుండా తన తమ్ముడికి ఇచ్చాడనే అక్కసుతో అతని పెద్ద కుమారుడు ఆదాల అర్జున్ తండ్రిపై కక్ష పెంచుకున్నాడు. ఆస్తి పంచి ఇచ్చినప్పటికీ రొయ్యల చెరువు తన పోషణ నిమిత్తం మృతుడు తన వద్దనే ఉంచుకున్నాడు. చేపల చెరువు తనకి ఇవ్వాలని నిందితుడు అనేకసార్లు తండ్రితో గొడవకు దిగేవాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో చెక్క కర్రతో తండ్రి తాతారావు, తమ్ముడు గోవిందుపైన దాడికి తెగపడ్డాడు. గోవింద అతని బారి నుంచి తప్పించుకున్నాడు. అయితే తండ్రి తాతారావు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ దాడిలో అడ్డొచ్చిన సమీప బంధువు సన్నీ దండమ్మకు కూడా గాయాలయ్యాయి. దండమ్మ పెద్దగా కేకలు వేయడంతో నిందితుడు అర్జున్ అక్కడి నుంచి పరారయ్యాడు. యాదాల గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమనా, జైలు

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో స్థానిక సీఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పెద్దాపురం మెజిస్ట్రేట్ కోర్టుకి హాజరుపరచినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురం మెజిస్ట్రేట్ జి.కృష్ణ శేషాచార్య ఇద్దరికీ రూ.10 వేలు చొప్పున జరిమానా, మరో నలుగురికి రెండు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట ఖాళీ స్థలాల్లో మద్యం తాగిన ముగ్గురికి 1800 జరిమానా విధించినట్లు తెలిపారు.

మహిళపై కత్తితో దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన సోమవారం అనంతపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ జిల్లా పెదపూడి మండలం సంపరకు చెందిన దేగల శ్రీరాములు నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామం ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన గీత కొన్ని రోజులుగా సహజీవనం చేశారు. ఆమెకు అంతకుముందే వివాహమై ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా వీరిమధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో ఆమె అనంతపల్లిలోని తండ్రి మజ్జి నాగేశ్వరరావు ఇంటి వద్ద ఉంటుంది. సోమవారం మధ్యాహ్నం స్థానిక ఆంధ్రా బ్యాంకు వద్దకు వెళ్లి తిరిగొస్తుండగా దారిలో మాటు వేసి ఉన్న శ్రీరాములు కత్తితో గీతపై దాడి చేశాడు. ఆమె వీపుపై విచక్షణారహితంగా నరకడంతో రక్తపు గాయాలతో ఆమె కింద పడిపోయింది. అక్కడే ఉన్న చోడవరం గ్రామానికి చెందిన మనెల్లి పవన్‌కుమార్ అడ్డుకునే ప్రయత్న చేయడంతో శ్రీరాములు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలని 108లో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నల్లజర్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

పొన్నమండలో వృద్ధుడు దారుణ హత్య

ప్రజాశక్తి-రాజోలు

పొన్నమండ గ్రామంలో ఒక వృద్ధుడు దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం. పొన్నమండ గ్రామానికి చెందిన మెడబల జగ్గారావు (88) తన భార్య ద్రౌపదితో కలిసి జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి ఇంటిలోపల నుండి పెరట్లో ఉన్న బాత్రూమ్‌కు వచ్చిన జగ్గారావు ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో భార్య ద్రౌపది బయటకు వచ్చి చూసేసరికి భర్త పెరట్లో పడిపోయి ఉన్నాడు. బయటకు వచ్చి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి చూడగా జగ్గారావు తలకు బలమైన గాయమై రక్తపు మడుగులో పడి చనిపోయి ఉన్నట్టు గుర్తించారు.

హత్యపై పలు అనుమానాలు..!

జగ్గారావు హత్యపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. 2022లో అదే గ్రామానికి చెందిన కండెళ్ల సందీప్ జగ్గారావు ఇంట్లో చొరబడి ఆయన భార్య ద్రౌపది పీక నొక్కి దాడి చేసి ఆమె మెడలో ఉన్న బంగారం దొంగిలించాడు. అప్పట్లో బాధితులు పోలీసులకు పిర్యాదు చేయగా నేరం రుజువు కావడంతో సందీప్ రెండేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైన సందీప్ జగ్గారావు కుటుంబంపై కక్ష తీర్చుకుంటానని బెదిరింపులకు పాల్పడ్డాడు. అతడే ఈ హత్య చేసి ఉంటాడని మృతుని మనుమడు శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని ఇంట్లో బీరువాలోని నగదు, బంగారం మాయమయ్యాయి, చోరీ కోసం వచ్చి హత్య చేసి ఉండవచ్చు అని పోలీసులు అనుమానిస్తున్నారు. రాజోలు సిఐ నరేష్ కుమార్ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించాయి.

బంగారం చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నాలుగు కాసుల బంగారం చోరీ చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన బొచ్చుల లక్ష్మీ దుర్గ భర్త నారాయణ రావు ఆదివారం మధ్యాహ్నం ఇంటికి తాళాలు వేసి బయటికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉన్న నాలుగు కాసులు బంగారం చోరీ చేసినట్టు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఎస్.రాము క్లూస్ టీమ్స్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.

2.850 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని శ్రీ రామచంద్ర రవమిల్లు పక్కన గల షెడ్డులో అక్రమంగా నిల్వ ఉంచిన 2.850 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాని సీజ్ చేశామని జిల్ల పౌర సరఫరాల శాఖ అధికారి జెవిఎస్.ప్రసాద్ తెలిపారు. వీటి విలు రూ.1.29 లక్షలు ఉంటుందన్నారు. సోమవారం పౌర సరఫరాల అధికారులు ఎఎస్‌ఒ ఎం.నాగంజనేయులు అధ్వర్యంలో నల్లజర్ల గ్రామంలో దాడులు నిర్వహించారు. లంక వెంకటకృష్ణపై 6ఎ కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేసినా, నిల్వ ఉంచినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కడియం

కడియపులంక పల్లా వెంకన్న నర్సరీ ఎదురుగా రోడ్డుపై ఆదివారం రాత్రి నడుచుకుంటూ వెళ్తున్న అమలాపురానికి చెందిన అడ్డాల అరుణ్‌కుమార్‌ను, కడియం మండలం దుల్ల గ్రామానికి చెందిన చిక్కాల శివకుమార్ బైక్‌పై వెళ్తూ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అరుణ్‌కుమార్ తలకు బలమైన గాయమవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన శివకుమార్‌ను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడియం ఎస్ఐ బి.నాగ దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు.

అంబానీ క్విజ్ పోటీలకు ఏర్పాట్లు

అమలాపురం : ఉమ్మడి జిల్లాలో ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రిలయన్స్ సిఎస్ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ధీరూభాయ్ అంబాని క్విజ్ పోటీలు నిర్వహించేందుకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలను కాకినాడ జిల్లా, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నామన్నారు. డిసెంబర్ 5న రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో, 6న అమలాపురం అంబేద్కర్ భవన్లోను, 7న కాకినాడ అంబేద్కర్ భవన్లో మధ్యా హ్నం 12 గంటల నుంచి ఈ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నవంబరు 30వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 0884 3577222, 63022 23156 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి

అమలాపురం రూరల్ : నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి ఆదేశించారు. సోమవారం అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ బాలయోగి కాలనీలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్కా చంద్రశేఖర్, వార్డు సభ్యులు కుంచే దుర్గ, జెఎబిసి ఆదినారాయణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సాగుతున్న నరేంద్రపురం రోడ్డు పనులు

నరేంద్రపురం రోడ్డుకు మహర్దశ

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరం పోలీస్ స్టేషన్ నుంచి నరేంద్రపురం వరకూ నాలుగు కిలోమీటర్ల రోడ్డు ఆధునీకరణ పనులు చేపడుతుండడంతో పోతవరం, రాజులపాలెం, నరేంద్రపురం, కుందాలపల్లి గ్రామాల ప్రజళ్లష్ట్ర హర్షతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అష్ట్ర?30 కోట్ల ప్యాకేజీలో భాగంగా నాలుగు కిలోమీటర్ల రోడ్డు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆర్ అండ్ బి ఎఇ బి.రాజేంద్ర తెలిపారు. ఏడు మీటర్ల వెడల్పుతో 120 మీటర్ల సిమెంట్ కాంక్రీట్ రోడ్డు మిగతాది బిటి రోడ్డుగా ఆధునీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ రహదారి నానుకొని ఉన్నాయి. ఈ రోడ్డులో రెండు కళాశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఐదేళ్ల నుంచి ఈ రోడ్డు ఆధునీకరణకు నోచుకోలేదు.

ఆభరణాల అపహరణపై కేసు నమోదు

రామచంద్రపురం : ఉండూరు గ్రామానికి చెందిన మేడిశెట్టి లలితాదేవి సోమవారం ఇంటికి తాళం వేసుకుని ఆలయానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం బద్దలు కొట్టి ఉంది. దీనితో ఆమె ఇంటిలోనికి వెళ్లి చూడగా ఇంట్లో గల బంగారు వస్తువులు 60 గ్రాములు చోరీ చేసినట్టు గుర్తించారు. ద్రాక్షారామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ లక్ష్మణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 204.56 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, , Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar 8074656196

IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
M.O.P. No. 316/2024

Between:
Parupalli Ammaji and others . . . Petitioners
And:
Kukka Apparao and others . . . Respondents

To:
R-1: Kukka Apparao
S/o Nageswararao,
Hindu, aged 21 years,
rider of Motor Cycle bearing No. AP 39 DW 8600, R/o H.No.2-98, Kotha Peta, Thondangi Mandalam, East Godavari District,
Pin: 533401.

NOTICE

Please take notice that the petitioner herein filed the above M.O.P. against you in the above named court and the Honourable court posted to **Dt. 27-11-2024** for your appearance at about 10.30 am. in the above court either in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(BY ORDER)
M.A.S.NAIDU
K.S.R.MURTY
Advocates for Petitioners
Anakapalli.
Anakapalli
Dt.02-11-2024.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ
I.A. No.58/2024 in O.S.No.158/2022

Between:
యండమూరి ప్రభావతి...పిటిషనర్/ప్రతివాది
మరియు
యండమూరి మహాలక్ష్మి...రెస్పాండెంట్/వాది
To:
యండమూరి వెంకట్రావు,
S/o. సత్యనారాయణ, డో.నెం. 1-200, శ్రీనివాస్ నగర్, ఇంద్రపాలెం, కాకినాడ.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్/ప్రతివాది గారు మీకు అనగా యండమూరి వెంకట్రావు, H/o. యండమూరి మహాలక్ష్మి పై కోర్టు నందు సాక్ష్యం చెప్పగలందులకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను తీసుకొనక బుద్ధి పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు కోర్టు వాయిదా **14-11-2024** సం॥రం తేదీన ఉదయం **10.30** ని॥లకు ఉండి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
ఏలూరి సుబ్రహ్మణ్యం
వి.ఎస్.ఎమ్.రాజు
అడ్వకేట్స్, డో.నెం.27-5-13, బుద్ధవరపువారి వీధి
కాకినాడ, సెల్: 9848333171

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.881/2024 In I.A.No.1640/2018 In O.S. No.362/2018

Between
కొండేపూడి సుబ్రహ్మణ్యం ... పిటిషనర్/వాది
మరియు
నందూరి ప్రభాకర రామారావు మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

R6 నందూరి వెంకట లక్ష్మి అచ్యుత వల్లి, W/o. లేటు నందూరి ప్రభాకర రామారావు 51 సం॥లు, హిందూ, గృహిణి R/o.2-59,ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R7 నందూరి సత్య వెంకట ప్రదీప్, S/o. లేటు నందూరి ప్రభాకర రామారావు, 24 సం॥లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R8 నందూరి S.S.V.S లలిత స్వాతి, D/o.లేటు నందూరి ప్రభాకర రామారావు, 21 సం॥ లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.

పై నెంబరు పిటిషన్ నందు R.6, 7 మరియు 8 రెస్పాండెంట్స్/ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 14-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥ లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రామచంద్రపురం **కముజు సూర్యనారాయణ**
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాది తరుపు అడ్వకేటు
03-11-2024 సెల్: 98493 79828

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
F.D.P.No.13/2023
O.S.No.254/2013

Between:
వంకిన వెంకటాచలం ...పిటిషనర్/వాది
and
1. శ్రీమతి బత్తిన సుభద్రమ్మ W/o.(లేటు) శ్రీ రామేశ్వరరావు, SFC-68, HB కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
2. బత్తిన నాగ సూర్య శ్రీనివాస్ S/o.(లేటు) శ్రీ రామేశ్వరరావు, SFC-68, HB కాలనీ, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
3. పరకాల రేణుక W/o.మార్తాండ కరుణ కుమార్, D.No.78-8-20/4, గృహిణి, ప్రకాష్ నగర్, రాజమహేంద్రవరం.

...1,2,3,రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై గ్రంధంలో 1,2,3, రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా **ది. 26-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంధంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంధం మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **జె.వి.సుబ్బారావు**
04-11-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.882/2024 In I.A.No.1640/2018 In O.S. No.362/2018

Between
కొండేపూడి సుబ్రహ్మణ్యం ... పిటిషనర్/వాది
మరియు
నందూరి ప్రభాకర రామారావు మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

R6 నందూరి వెంకట లక్ష్మి అచ్యుత వల్లి, W/o. లేటు నందూరి ప్రభాకర రామారావు 51 సం॥లు, హిందూ, గృహిణి R/o డోర్‌నెం. 2-59,ఓదూరు గ్రామము, రామచంద్ర పురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R7 నందూరి సత్య వెంకట ప్రదీప్, S/o. లేటు నందూరి ప్రభాకర రామారావు, 24 సం॥లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామ చంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R8 నందూరి S.S.V.S లలిత స్వాతి, D/o.లేటు నందూరి ప్రభాకర రామారావు, 21 సం॥ లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.

పై నెంబరు పిటిషన్ నందు R.6, 7 మరియు 8 రెస్పాండెంట్స్/ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 14-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥ లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రామచంద్రపురం **కముజు సూర్యనారాయణ**
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాది తరుపు అడ్వకేటు
03-11-2024 సెల్: 98493 79828

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.883/2024 In I.A.No.1640/2018 In O.S. No.362/2018

Between
కొండేపూడి సుబ్రహ్మణ్యం ... పిటిషనర్ వాది
మరియు
నందూరి ప్రభాకర రామారావు మరియు ఇతరులు .. రెస్పాండెంట్స్/ప్రతివాదులు

R6 నందూరి వెంకట లక్ష్మి అచ్యుత వల్లి, W/o. లేటు నందూరి ప్రభాకర రామారావు 51 సం॥లు, హిందూ, గృహిణి డోర్‌నెం. 2-59,ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R7 నందూరి సత్య వెంకట ప్రదీప్, S/o. లేటు నందూరి ప్రభాకర రామారావు, 24 సం॥లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
R8 నందూరి S.S.V.S లలిత స్వాతి, D/o.లేటు నందూరి ప్రభాకర రామారావు, 21 సం॥ లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.

పై నెంబరు పిటిషన్ నందు R.6, 7 మరియు 8 రెస్పాండెంట్స్/ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 14-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥ లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటిషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రామచంద్రపురం **కముజు సూర్యనారాయణ**
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాది తరుపు అడ్వకేటు
03-11-2024 సెల్: 98493 79828

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No.362/2018

Between
కొండేపూడి సుబ్రహ్మణ్యం ... వాది
మరియు
నందూరి ప్రభాకర రామారావు మరియు ఇతరులు ... ప్రతివాదులు

D6 నందూరి వెంకట లక్ష్మి అచ్యుత వల్లి, W/o. లేటు నందూరి ప్రభాకర రామారావు 51 సం॥లు, హిందూ, గృహిణి R/o 2-59,ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
D7 నందూరి సత్య వెంకట ప్రదీప్, S/o. లేటు నందూరి ప్రభాకర రామారావు, 24 సం॥లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.
D8 నందూరి S.S.V.S లలిత స్వాతి, D/o. లేటు నందూరి ప్రభాకర రామారావు, 21 సం॥ లు, హిందూ, స్టూడెంట్ R/o డో.నెం.2-59, ఓదూరు గ్రామము, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C.

పై నెంబరు దావా నందు D.6, 7 మరియు 8 ప్రతివాదులు హాజరు నిమిత్తం **ది. 14-11-2024** వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం 10-30 ని॥ లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావా ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రామచంద్రపురం **కముజు సూర్యనారాయణ**
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాది తరుపు అడ్వకేటు
03-11-2024 సెల్: 98493 79828

CHANGE OF SURNAME

I **SIRIGINEEDI NAGENDRA** (New Name), S/o Trimurtulu, Resident of Door No. 3-297, Mudunurivari Meraka, Malikipuram Village, Malikipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P., Pin 533253. I Hence by declare that my Name has been changed From **SIRIGINEDI NAGENDRA** (Old Name) to **SIRIGINEEDI NAGENDRA** (New Name) Hence all my documents and correspondence will continue With My New Name of **SIRIGINEEDI NAGENDRA.**

CHANGE OF SURNAME

I **SIRIGINEEDI TRIMURTULU** (New Name), S/o Rangarao, Resident of Door No. 3-297, Mudunurivari Meraka, Malikipuram Village, Malikipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P., Pin 533253. I Hence by declare that my Name has been changed From **SIRIGINEDI TRIMURTULU** (Old Name) to **SIRIGINEEDI TRIMURTULU** (New Name) Hence all my documents and correspondence will continue With My New Name of **SIRIGINEEDI TRIMURTULU.**

CHANGE OF SURNAME

I **SIRIGINEEDI TULASI VENKATA RAMANA** (New Name), W/o Trimurtulu, Resident of Door No. 3-297, Mudunurivari Meraka, Malikipuram Village, Malikipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P., Pin 533253. I Hence by declare that my Name has been changed From **SIRIGINEDI TULASI VENKATA RAMANA** (Old Name) to **SIRIGINEEDI TULASI VENKATA RAMANA** (New Name) Hence all my documents and correspondence will continue With My New Name of **SIRIGINEEDI TULASI VENKATA RAMANA.**

BEFORE THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT- CUM-SPECIAL MOBILE COURT AT VIZIANAGARAM
O.S.No.63 OF 2023

Between:
Smt. Challa Venkata Rekha Anusha ......Plaintiff
And:
Challa Venkata Ramani & Others....Defendants
To
DEFENDANT No.6:
Kuruhuru Kumudavalli Tayaru, W/O. Jagannadha Rao, Dowleswaram, Rajahmundry.
DEFENDANT No.7: Bukkapatnam Venkata Mangavalli Tayaru, W/O.late Tirumala Rao, Dowleswaram, Rajahmundry.

NOTICE

Please take notice that the above matter is posted to **dt.20-12-2024** for notice to the defendant Nos.6 & 7. So, you should appear in person or through an Advocate at **10-30 a.m.,** on the above said date before the said court. If you fail to appear before the said court on the said date, the matter will be decided in your absence and set you exparte.

By Order of the Court.
Sri U. RAVI SANKAR
Advocate for the Plaintiff
Maharanipeta
VIZIANAGARAM
ANDHRA PRADESH
Ph: 98496 39233

Order 21 Rule 64 & 66 C.P.C. వేలం నోటీసు
మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 5/2024, O.S. No. 196/2020

Between:
సత్తి వెంకట రామరెడ్డి *-డిక్రీ హోల్డరు/ వాది*
AND
పలివెల మంగ *-జడ్జిమెంట్ డెటార్/ ప్రతివాది*
To:
పలివెల మంగ, భర్త: శ్రీను, వయస్సు 48 సంవత్సరములు, గృహిణి, ఇంటి నెం. 3-7-31, 1వ వార్డు, కొత్తూరు, రామచంద్రపురం పట్టణం & మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం జె.సి.జె.

పై నెంబరు E.P. గ్రంధములో E.P. షెడ్యూలు ఆస్తి దావా గ్రంధములో I.A. No. 334/2020 పిటిషనులో అటాచ్‌మెంట్ అయినది. దర్మిలా దివి. 14-12-2020 తేదీన సదరు అటాచ్‌మెంట్ ఆర్డర్ మేడ్ absolute అయినది. E.P. షెడ్యూలు ఆస్తి వేలం వేసి దావా నోటు డిక్రీ బాకీ రూ. 6,63,827/-లు (అక్షరాలా ఆరు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు డిక్రీ ఖర్చులు వసూలు నిమిత్తం Order 21 Rule 64 & 66 C.P.C. ప్రకారం వేలం వేయించు నిమిత్తం డిక్రీ హోల్డర్ పై నెంబరు E.P. దాఖలు చేసుకునియున్నాడు.

జడ్జిమెంట్ డెటార్/ ప్రతివాదినకు కోర్టు ద్వారా నోటీసులు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు అందుకొనకుండా కోర్టునకు హాజరు కావడంలేదు. శ్రీ కోర్టు వారు జడ్జిమెంట్ డెటార్/ ప్రతివాదినకు పేపరు పబ్లికేషన్ ద్వారా Order 21 Rule 64 & 66 C.P.C. నోటీసునకు ఆర్డరు వేసినారు. కావున జడ్జిమెంట్ డెటార్/ ప్రతివాది **దివి. 18-11-2024వ తేదీన** కోర్టునకు హాజరు కావలసినదిగా ఆదేశించడమైనది.

షెడ్యూలు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ (ఉమ్మడి తూర్పుగోదావరి) జిల్లా, రామచంద్రపురం సబ్-రిజిస్ట్రారు ఆఫీసు, రామచంద్రపురం మండలం & పట్టణం పరిధిలోని 1వ వార్డుకు చెందిన కొత్తూరులో య. 0-03 సెంట్లు స్థలంలోని ఇంటి నెం. 3-7-31 రు డాబా ఇల్లు హద్దులు:
తూర్పు: చోదరిగారి పొలం. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** మంగలి ప్రసాద్ గారి ఇల్లు. **దక్షిణం:** పలివెల శ్రీను గారి స్థలం.

సదరు పై హద్దుల మధ్య గల డాబా ఇల్లు తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ మీటరు, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్ సమస్త ఈజిమెంటు హక్కులతో సహా.

నీలం మధుసూదనరావు
న్యాయవాది, రామచంద్రపురం
సెల్: 94401 78151

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KAKINADA
EA 29/2023 IN, EP 71/2015 IN OS 15/1992

Between
Tanala Rama Rao (Died) & Others Petitioners/Dhr's
And
Koppisetti Shankar & Others ... Respondents/Jdr's
And
Tanala Veera Prabhakar & Others ... Proposed Respondents
To,
R4-TANALA VEERA PRABHAKAR
S/o. Late Satyanarayana, Aged 46 years, Advocate, D.No 146, 3rd floor street No. 430, Burra Vari street C/o. Deggala vari veedhi, Suryanarayanapram, Kakinada
R5-TANALA YATHEESWARAO @SHEKHAR
S/o. Late Satyanarayana, Aged 44 years, Lorry Business, D.No 146, 3rd floor street No. 430, Burra Vari street C/o. Deggala vari veedhi, Suryanarayanapram, Kakinada
R6-TANALA SUDHAKAR
S/o. Late Satyanarayana, Aged 44 years, Lorry Business, D.No 146, 3rd floor street No. 430, Burra Vari street C/o. Deggala vari veedhi, Suryanarayanapram, Kakinada

పై నెంబరు పిటీషన్‌లో మీరు 4,5,6 రెస్పాండెంట్లు అయి ఉన్నారు. శ్రీ కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిచినా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది.22-11-2024 సం॥ తేదీ** నాటి వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెల్పిన కోర్టులో **ఉదయం 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

By Court Order
G.DIVYA SREE VIDYA
D/o. G. Paida Rao, Advocates
Sakhavari St, Jagannaickpur,
Kakinada-2, Cell: 9246699297
Kakinada
04-11-2024

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 484/2023

Between:
Kondepudi Veera Venkata Satyanarayana Murthy ***...Plaintiff***
AND
Gadde Ravi Kumar ***...Defendant***
To:
Defendant:
Gadde Ravi Kumar, S/o. Chinna, aged 45 years, Branch Manager, PNB Metlife India Insurance Company Limited, Jetty Enclave, 2nd Floor, D.No. 54, Tilak Road, Opp: Saibaba Temple, Rajahmundry - 533103, E.G.District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 22-11-2024 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్
కాకినాడ, సెల్: 9849715132

ప్రకటన
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
T.O.P. No. 31 of 2024

Between:
గిడుతూరి వీర బాబూరావు **-పిటీషనరు**
మరియు
1. గిడుతూరి కృష్ణమోహన్, S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26
2. గిడుతూరి జగన్నాధరావు అనే జగన్నాధం S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26

ఇరువురు ఫీడర్ రోడ్, తుని పట్టణం మరియు మండలం కాపురస్తులు, కాకినాడ జిల్లా
-1, 2 రెస్పాండెంట్లు

పై నెంబరు కేసులో మీ ఇరువురికి కోర్టు ద్వారా నోటీసులు పంపించినా, మీ ప్లీడరు గార్కి చెప్పినా ఉద్దేశపూర్వకంగా మీరు కోర్టుకు హాజరు కాలేదు. కావున **దివి. 20-11-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టుకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షంగా తీర్మానం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ హానరబుల్ కోర్టు)
అల్లంకి రఘురామ్
కె.వి.వి.యస్.రామ్‌ప్రసాద్
అడ్వకేట్స్, పెద్దవీధి, జాంపేట
రాజమహేంద్రవరం-3
రాజమహేంద్రవరం సెల్: 9849478302
03-11-2024 9247465589

ప్రకటన
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
T.O.P. No. 30 of 2024

Between:
గిడుతూరి వీర బాబూరావు **-పిటీషనరు**
మరియు
1. గిడుతూరి వెంకట సాయిబాబా, S/o. లేటు నారాయణమూర్తి, తుని
2. గిడుతూరి జగన్నాధరావు అనే జగన్నాధం S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26

ఇరువురు ఫీడర్ రోడ్, తుని పట్టణం మరియు మండలం కాపురస్తులు, కాకినాడ జిల్లా
-1, 2 రెస్పాండెంట్లు

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్‌కు కోర్టు ద్వారా నోటీసులు పంపించినా, మీ ప్లీడరు గార్కి చెప్పినా ఉద్దేశపూర్వకంగా మీరు కోర్టుకు హాజరు కాలేదు. కావున **దివి. 20-11-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టుకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షంగా తీర్మానం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ హానరబుల్ కోర్టు)
అల్లంకి రఘురామ్
కె.వి.వి.యస్.రామ్‌ప్రసాద్
అడ్వకేట్స్, పెద్దవీధి, జాంపేట
రాజమహేంద్రవరం-3
రాజమహేంద్రవరం సెల్: 9849478302
03-11-2024 9247465589

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, కరకుదురు గ్రామం, డోర్ నెం. 1-87 రు కాపురస్తులు సింగినీడి (లేటు) నారాయణరావు గారి కుమారుడు సింగినీడి నాగ తిరుపతిరావు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-04-2011 సం॥ తేదీన కాకినాడ కాపురస్తులు గనగళ్ళ (లేటు) పెద్దరాజు గారి కుమారుడు గనగళ్ళ రాజశేఖర్ మరియు శ్రీమతి గనగళ్ళ వెంకట కామేశ్వరి గార్ల వద్ద నుండి కొనుగోలు చేసిన స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 3273/2011 రు (SRO, కాకినాడ)ను బ్యాంకు పని నిమిత్తం ది. 25-10-2024 సం॥ తేదీన కాకినాడ సిటీ 2వ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర, సాయిబాబా గుడి ఎదురుగా గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా పడిపోయినది. కావున ఈ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సింగినీడి నాగ తిరుపతిరావు
S/o. (లేటు) నారాయణరావు
డోర్ నెం. 1-87, కరకుదురు గ్రామం
పెదపూడి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9849714444

ప్రకటన
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
T.O.P. No. 32 of 2024

Between:
గిడుతూరి వీర బాబూరావు **-పిటీషనరు**
మరియు
1. గిడుతూరి వెంకట సాయిబాబా, S/o. నారాయణమూర్తి, తుని
2. గిడుతూరి వెంకట సాయి, S/o. లేటు జోగారావు, డో.నెం. 4-18-24
3. గిడుతూరి కృష్ణారావు అనే నానాజీ, S/o. లేటు జోగారావు, డో.నెం. 4-18-24
4. ప్రగడ వరహాలరావు, S/o. Not Known, డో.నెం. 4-18-25/3
5. గిడుతూరి వెంకట రామారావు, S/o. లేటు జోగినాధం, డో.నెం. 4-18-25
6. గిడుతూరి యోగేశ్వరరావు, S/o. లేటు జోగినాధం, డో.నెం. 4-18-25
7. గిడుతూరి ఉమా మహేశ్వరరావు, S/o. లేటు జగన్నాధం అనే బాబ్జి, డో.నెం. 4-18-25
8. గిడుతూరి సునీల్ అనే సాయి, S/o. లేటు జగన్నాధం అనే బాబ్జి, డో.నెం. 4-18-26
9. గిడుతూరి కృష్ణమోహన్, S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26
10. గిడుతూరి జగన్నాధం, S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26
11. గిడుతూరి శ్రీనివాసరావు, S/o. లేటు బుల్లి అబ్బాయి, డో.నెం. 4-18-26

అందరూ ఫీడర్ రోడ్, తుని పట్టణం మరియు మండలం కాపురస్తులు, కాకినాడ జిల్లా
-రెస్పాండెంట్లు

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు నుండి 11వ రెస్పాండెంటు వరకు కోర్టు నుండి సమన్లు పంపించినా, మీ పాత ప్లీడరు గార్లకు చెప్పినా ఉద్దేశపూర్వకంగా కోర్టుకు హాజరు కాలేదు. కావున **దివి. 20-11-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టుకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షంగా తీర్మానం జరుగును.

(బై ఆర్డర్ ఆఫ్ హానరబుల్ కోర్టు)
అల్లంకి రఘురామ్
కె.వి.వి.యస్.రామ్‌ప్రసాద్
అడ్వకేట్స్, పెద్దవీధి, జాంపేట
రాజమహేంద్రవరం-3
రాజమహేంద్రవరం సెల్: 9849478302
03-11-2024 9247465589

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
Creditor I.P. No. 36/2024

Between:
Gorrela Rama Krishna, S/o. Mahalakshmi, age 54 years, Occupation: Business, Door No. 115-15-48, Flat No. 302, Cherukuri Lotus Apartment, Official Colony, Konthamuru, Rajamahendravaram Rural, East Godavari. ***...Petitioner***
AND
1. Pothula Veera Venkata Srinivas Kumar, S/o. Pothula Jagannadha Rao, age 52 years, Vaka's V.G.R. Heights Apartment, 2nd Floor, Appolo Pharmacy side Street, Near State Bank of India, Konthamuru, Rajamahendravaram Rural, East Godavari.
2. Pothula Ravi Sai Akhil, S/o. Pothula Veera Venkata Srinivas Kumar, age 25 years, Vaka's V.G.R. Heights Apartment, 2nd Floor, Appolo Pharmacy side Street, Near State Bank of India, Konthamuru, Rajamahendravaram Rural, East Godavari.
3. Pothula Sai Dhiraj @ Dhiraj, S/o. Pothula Veera Venkata Srinivas Kumar, age 24 years, Vaka's V.G.R. Heights Apartment, 2nd Floor, Appolo Pharmacy side Street, Near State Bank of India, Konthamuru, Rajamahendravaram Rural, East Godavari.
4. Thamma Veera Venkata Lokesh, S/o. Veera Venkateswara Rao, age 28 years, Door No. 58-24-1, Sanjeeva Nagar, Rajahmundry Rural, East Godavari District.

...1, 2, 3, 4 Respondents

పై దావా గ్రంధమునకు సంబంధించి 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయమని మరియు 1వ రెస్పాండెంటు మరియు 2, 3 రెస్పాండెంట్లు కలసి 4వ రెస్పాండెంటు పేరున వ్రాసి ఇచ్చిన ఇంటి దస్తావేజు నెం. **19950/2024** తేది. **25-07-2024** రాజమహేంద్రవరం సబ్ రిజిష్టరు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు రద్దు చేయమని పిటీషనర్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై దావా గ్రంధమునకు సంబంధించి ఎటువంటి అభ్యంతరములు కాని, ఆక్షేపణలు కాని ఉన్న ఎడల **ది.11-11-2024 తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
రాజమండ్రి **రామకృష్ణ ఎస్.**
05-11-24 అడ్వకేట్, రాజమండ్రి